క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా బంద్

నర్సాపూర్(జి): నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు నేపథ్యంలో మండలకేంద్రంలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ డి.శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

భైంసాలో రూ.12లక్షలకు తైబజార్ వేలం

భైంసాటౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం తైబజార్ బహిరంగ వేలం నిర్వహించారు. కమిషనర్ బి. రాజేశ్‌కుమార్ ఆధ్వర్యంలో వేలం ప్రక్రియ నిర్వహించగా ఇద్దరు టెండరుదారులు మాత్రమే పాల్గొన్నారు. వీరిలో ఎస్‌కే ఫెరోజ్ అనే వ్యక్తి రూ.12లక్షలకు టెండర్ దక్కించుకున్నట్లు కమిషనర్ తెలిపారు. మున్సి పల్ మేనేజర్ గౌరీశ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు

వైద్యపరీక్షలు చేస్తున్న అధికారులు

సోన్: మండలకేంద్రంలోని కేజీబీవీని శుక్రవారం ఎంఈఓ పరమేశ్వర్, ఎంపీడీవో సురేశ్ సందర్శించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం సోన్ పీహెచ్‌సీ వైద్యులు వి జయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇన్‌చార్జి ఎస్‌ఓ రేష్మ సుల్తానా, ఎంపీఓ ఖలీల్ హైమద్, కార్యదర్శి లక్ష్మణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వీడీసీ కమిటీ ఎన్నిక

తానూరు: మండలంలోని భోసి గ్రామాభివృద్ధి కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామకమిటీ అధ్యక్షుడిగా రోగల్ బాలాజీ , ఉపాధ్యక్షుడిగా మాముల్‌వార్ గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా బాయి నర్సింలు, కోశాధికారిగా టక్కన్ రాజు, సభ్యులుగా సల్ల రాజన్న, బుట్టి ప్రసాద్, ముత్యం, సాయినాథ్, మురళి, హన్మాండ్లు, రాజు, బాలేరావ్ పండరీ, రాజేశ్వర్, జలాల్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. మాజీ జెడ్పీటీసీ ఉత్తం బాలేరావు, ఆనంద్ తదితరులు ఉన్నారు.

బాసరలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

బాసర: మండలకేంద్రంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం తహసీల్దార్ పవన్‌చంద్రకు వినతిపత్రం అందించారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కోర్వ శ్యామ్ మాట్లాడుతూ ఆధార్ నమోదుకు, మార్పులు, చేర్పుల కోసం నిజామాబాద్ జిల్లాలోని నవీపేట, రేంజర్ వెళ్తూ మండల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. శ్రీనివాస్, నాగరాజు, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

భైంసాటౌన్: పట్టణంలోని శ్రీ మేధ హైస్కూల్‌లో అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. భైంసా అగ్నిమాపకశాఖ అధికారి రవి అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు ప్రేమానంద్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

నూతన నియామకం

ఖానాపూర్: సేవాలాల్ సేన లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఖానాపూర్ మండలానికి చెందిన లావుడ్య సురేశ్ నాయక్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నిక సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్ నాయక్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. లంబాడాలను చైతన్య పరుస్తూ హక్కుల సాధనకు కృషి చేస్తానని సురేశ్ పేర్కొన్నారు.

జనగామ ఎమ్మెల్యేను కలిసిన జాన్సన్‌నాయక్

ఖానాపూర్: హైదరాబాద్‌లోని తన నివాసంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని శుక్రవారం బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ పరామర్శించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడగా ఆసుపత్రిలో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ కాలనీలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా శుక్రవారం నిర్మాణ పనులను నాయకులు, అధికారులు ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ సుందర్‌సింగ్, అంకం రాజేందర్, సత్యనారాయణ, రమేశ్, గంగనర్సయ్య, భీమన్న, నర్సింలు ఉన్నారు.

బురద రోడ్డుపై ప్రయాణమెలా..



మహాలక్ష్మీ ఆలయం వద్ద..



బట్టిగల్లీలో..

కుభీర్:మండలకేంద్రంలో కురుస్తున్న వర్షానికి రోడ్లు బురదమయంగా మారడంతో బాటసారులు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఈ మార్గంలోనే తహసీల్దార్ కార్యాలయం, కేజీబీవీ, ప్రాథమిక పాఠశాల, ఎస్సీ వసతిగృహం, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. బట్టిగల్లీ సీసీ రోడ్డు గుంతలమయంగా మారింది. కాలనీల్లో అపరిశుభ్రతను తొలగించాలని స్థానికులు అధికారులను వేడుకుంటున్నారు.

గేటు వద్ద జర భద్రం..



లోకేశ్వరం: మండలంలోని రాయాపూర్‌కాండ్లీ గ్రామంలో పోస్టాఫీసు కార్యాలయం గేటు వద్ద మురుగుకాల్వపై ఏర్పాటు చేసిన స్లాబు శిథిలావస్థకు చేరి గుంత ఏర్పడింది. వివిధ పనుల నిమిత్తం పోస్టాఫీసుకు వచ్చి వెళ్లే ప్రజలు ఈ గుంతలో పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యత నవ్వుకునేలా







కడెం: కవ్వాల్ టైగర్ జోన్ పునరావాస కాలనీ అయిన రాంపూర్ మైసంపేట్‌లో గిరిజనులకు నిర్మించి ఇచ్చిన 94 డబుల్ బెడ్‌రూం ఇళ్లలో ఏడాదికే నాణ్యత లోపాలు దర్శనమిస్తున్నాయి. ఇళ్ల గోడలు బీటలు వారి మరుగుదొడ్లు, నల్లాలు కుంగిపోయాయి. తలుపులు దెబ్బతిని కట్టి ముక్కలు బయటపడుతున్నాయి. నాణ్యత లోపించిన ఇళ్లను మాకు అప్పగించి మోసం చేశారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా బోనాల పండుగ



ఆలయం వద్ద భక్తులతో ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్‌టౌన్: ఆషాడమాసం నేపథ్యంలో జిల్లాకేంద్రంలోని ఆదర్శనగర్, రామ్‌నగర్‌లో బోనాల పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాలక్ష్మీ ఆలయంలో అమ్మవారిని అలంకరించారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఇంటికో బోనం ఎత్తుకొని ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ధర్మాజీ రాజేందర్, ఆమెడ శ్రీధర్, శ్రీకాంత్ యాదవ్, రవి, గజేందర్, వినయ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో శివసత్తుల పూనకాలు

పోచమ్మ ఆలయంలో హోమం

దస్తురాబాద్: మండలంలోని భూత్కూర్ గ్రామ మత్యాల పోచమ్మ ఆలయంలో శుక్రవారం అర్చకులు నరేషాచార్యుల ఆధ్వర్యంలో మహా చండీ హోమం నిర్వహించారు. పుణ్యాహవచనం, స్థాపిత దేవతారాధన, గణపతి పూజ, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, స్థాపిత దేవతహోమం, చండిహోమం తదితర కార్యక్రమాలు చేశారు.

భైంసారూరల్: వర్షం కురవాలని మండలంలోని వాటోలి గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి ఆలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు కురిసి పంటలు పండాలని గ్రామదేవతలను మొక్కుకున్నారు.

మహాలక్ష్మీ పండుగ



గొల్లెన, సల్ల ముంతలతో వెళ్తున్న భక్తులు

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో మహాలక్ష్మీ ఆలయంలో శుక్రవారం పండుగ నిర్వహించారు. ఖానాపూర్ వీడీసీ ఆధ్వర్యంలో భక్తులు ఊరేగింపుగా వెళ్లి ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. ఖానాపూర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భక్తులు గొల్లెనతోపాటు సల్లముంతలతో ఇందిరానగర్ నుంచి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసాటౌన్: పట్టణంలో శుక్రవారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మండలంలోని 159 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సిందే ఆనంద్‌రావు పటేల్, ఆత్మ చైర్మన్ వివేక్, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాయకపోడ్‌ల అభివృద్ధికి చేయూతనివ్వాలి



పీవోకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

లోకేశ్వరం: నాయకపోడ్‌ల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనిచ్చి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి సంగెం నర్సన్న కోరారు. శుక్రవారం ఉట్నూర్‌లోని ఐటీడీఏ కార్యాలయంలో పీవో ఖుష్బూ గుప్తాకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి జిల్లాలో నాయకపోడ్‌ల జనాభా రెండున్నర లక్షలుగా ఉందని.. అధికారికంగా సర్వే చేసి న్యాయం చేయాలని కోరారు. పాఠశాలల్లో నాయకపోడ్ కులస్తులకు సీట్లు కేటాయించాలని విన్నవించారు. నాయకపోడ్ సంఘం ఉట్నూర్ మండలాధ్యక్షుడు అమృత్, గంగాధర్, లక్ష్మణ్, నరేశ్ తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ముధోల్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామస్తులు ఇంటి పరిసరాల్లో నిల్వనీటిని ఎప్పటికప్పుడు పారబోయాలని పంచాయతీ ఈవో అన్వర్ అలీ అన్నారు. శుక్రవారం ముధోల్‌లోని వార్డుల్లో ఫ్రైడే డ్రైడేలో భాగంగా ఇంటింటా తిరుగుతూ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా పంపిణీ చేసిన మొక్కలను ఇంటి ఆవరణలో నాటాలని సూచించారు.

ఖానాపూర్: గ్రామాల్లో ప్రతీ ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో సునీత అన్నారు. శుక్రవారం మండలంలోని గోసంపల్లి గ్రామంలో డ్రై డే లో భాగంగా వైద్యసిబ్బందితో కలిసి గ్రామస్తులకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయంలో మొక్కలు పంపిణీ చేశారు. ఎంపీవో రత్నాకర్‌రావు, పంచాయతీ కార్యదర్శి సాయినాథ్, ఏఎన్‌ఎం గంగామణి, ఫీల్డ్ అసిస్టెంట్ ఆర్పీ యాదవ్, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.



ముధోల్‌లో నీటిని పారబోయిస్తున్న అధికారి

దిలావర్‌పూర్: ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరకుండా ఉంటాయని ఎంపీడీఓ అరుణారాణి అన్నారు. మండల కేంద్రంతోపాటు న్యూలోలం, కాల్వ తదితర గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ప్రజలకు పారిశుద్ధ్యంపై అధికారులతో కలిసి అవగాహన కల్పించారు. ఇందులో ఎంపీఓ గోవర్ధలావర్‌పూర్ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, అంగన్‌వాడీ, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దిలావర్‌పూర్‌లో అవగాహన కల్పిస్తున్న ఎంపీవో

లక్ష్మణచాంద: ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల ఆరోగ్య కార్యకర్త శివకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం డ్రైడేలో భాగంగా మండలంలోని పీచర గ్రామంలో ఆయన పర్యటించారు. ఇళ్ల వద్ద పాత టైర్లలో నిల్వ నీటిని పారబోయించారు. దోమల కట్టడికి చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

అనర్హులకు ఇళ్లు కేటాయించారని ధర్నా



ధర్నా చేస్తున్న ప్రజలు

ఖానాపూర్: అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తూ అర్హులకు అన్యాయం చేస్తున్నారని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శులు పీటర్, సురేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ఎదుట మండలంలోని పాత ఎల్లాపూర్ పంచాయతీ పరిధి ఒడ్డెవాడ గ్రామస్తులు పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడారు. అనర్హులకు ఇళ్ల కేటాయింపుపై అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. విచారణ చేసి అనర్హులను తొలగించి అర్హులకు న్యాయం చేయకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

వృథాగా భగీరథ జలం



లక్ష్మణచాంద: ఇంటింటికీ శుద్ధజలం అందించే మిషన్ భగీరథ పైపులైన్‌కు లక్ష్మణచాంద కేజీబీవీ సమీపంలో లీకేజీ ఏర్పడి నీరంతా వృథాగా పోతోంది. అధికారులు స్పందించి పైపులైన్‌కు మరమ్మతులు చేయించి తాగునీటి వృథాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

క్రేన్ బోల్తా



లోకేశ్వరం: మండలంలోని పిప్రి గ్రామంలో గోదావరి ప్రాంతంలో ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయగా పైపులైన్ పనులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఒక్కసారిగా పైపును ఎత్తే క్రెయిన్ బోల్తా పడింది. పక్కన ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు.

ప్రముఖులు వస్తేనే హడావుడి



జిల్లాకేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో నిత్యం రోడ్డుపై ఏర్పాటు చేసిన పండ్ల దుకాణాలతో ట్రాఫిక్ సమస్య తలెత్తినా పోలీసులు పట్టించుకోరు. కానీ శుక్రవారం నిర్మల్‌లో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన నేపథ్యంలో పోలీసులు ఉదయం నుంచి సాయంత్రం వరకు రోడ్డుపై తోపుడుబండ్లు, ఆటోలు నిలువకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. పోలీసులు కేవలం మంత్రి వచ్చిన రోజే ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

సేవలకు అంతరాయం.. నిలిచిన రిజిస్ట్రేషన్లు

లోకేశ్వరం: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మూడు రోజులుగా సర్వర్ సమస్య తలెత్తడంతో భూమి రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. భూములు కొనుగోలు చేసిన వారంతా మీసేవలో స్లాట్ బుక్ చేయించుకుని శుక్రవారం రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వచ్చారు. 20 రిజిస్ట్రేషన్లకుగాను సాయంత్రం వరకు 4 మాత్రమే రిజిస్ట్రేషన్లు అయ్యాయి. మిగతా వారంతా వేచిచూసి ఇళ్లకు వెళ్లిపోయారు.



కార్యాలయం వద్ద నిరీక్షిస్తున్న రైతులు

గుంతల తవ్వకం పరిశీలన

లక్ష్మణచాంద: మండలంలోని రాచాపూర్, పొట్టపెల్లి గ్రామాల్లో ఉపాధి కూలీలు వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వారు. ఈసందర్భంగా రాచాపూర్ సమీపంలో కూలీలు తీస్తున్న గుంతలను ఎంపీడీవో రాధ పరిశీలించి పలు సూచనలు చేశారు. గుంతలు తవ్వే ప్రక్రియ పూర్తి చేసి మొక్కలు నాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎఫ్ఏ శ్రీనివాస్ ఉన్నారు.



రాచాపూర్‌లో పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

సంక్షిప్త వార్తలు

దరఖాస్తు చేసుకోవాలి

తానూరు: కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రైతు గుర్తింపు కార్డు కోసం రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఏవో మనీషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎల్వి గ్రామ పంచాయతీలో ఈనెల 28 నుంచి ఏఈవోలు ఆన్‌లైన్ చేస్తారని.. రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం , ఆధార్ జిరాక్స్‌లు, ఆధార్ అనుసంధానించిన ఫోన్‌నంబర్ తీసుకురావాలని సూచించారు.

మొక్కలు నాటి పర్యావరణం కాపాడాలి

లోకేశ్వరం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో వెంకటరమేశ్ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, అధికారులు మొక్కలు నాటారు. విద్యార్థులు ఇళ్ల వద్ద మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఎంపీవో సోలమాన్‌రాజ్, హెచ్‌ఎం సుధార్‌సింగ్ ఉన్నారు.

నేడు చెక్కుల పంపిణీ

కుభీర్: మండలకేంద్రంలోని రైతువేదికలో శనివారం ఎమ్మెల్యే రామారావు పటేల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తారని తహసీల్దార్ శివరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు ఉదయం 11 గంటలకు వచ్చి చెక్కులు తీసుకోవాలని సూచించారు.

నేటి వారసంతను వినియోగించుకోవాలి

లక్ష్మణచాంద: మండలంలోని ధర్మారం గ్రామ పోచమ్మ ఆలయ ఆవరణలో శనివారం వారసంత నిర్వహించనున్నట్లు వీడీసీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. కూరగాయలు, అన్నిరకాల వస్తువులు విక్రయిస్తారని సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూమి పూజ

కుంటాల: మండలంలోని పెంచికల్‌పాడ్ గ్రామంలో రూ.2 లక్షల 99 వేలతో నిర్మించే సబ్‌సెంటర్ నిర్మాణానికి పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేశ్ శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సీఈవో నాగభూషణం, మాజీ సర్పంచ్ దిగంబర్‌పటేల్, మాజీ ఎంపీటీసీ చంద్రకాంత్, డైరెక్టర్లు కిష్టయ్య, పురుషోత్తం, రైతులు నవీన్, హిమ్మత్‌రావు పటేల్, ముత్యం, ఎల్లన్న పండరి, వెంకటి, లక్ష్మణరావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల రుణాలు మాఫీ చేయాలి

బాసర: రైతులందరికీ ఏకకాలంలో రుణాలు మాఫీ చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు పుట్నాల సాయినాథ్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పవన్ చంద్రకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల వేళ ఇచ్చిన తులం బంగారం, నిరుద్యోగ భృతి హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలని కోరారు. హామీలు నెరవేర్చకుంటే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సీనియర్ నాయకులు సతీశ్‌రావు, జలంధర్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చక్కగా చదువుకోవాలి

కుంటాల: విద్యార్థులు చక్కగా చదువుకోవాలని డీఎల్పీవో సుదర్శన్ సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని బీసీ వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో పాఠాలు చదివించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. అంతకుముందు డ్రైడే సందర్భంగా గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఎంపీవో ఎంఏ రహీంఖాన్, కార్యదర్శి రాజబాపు, హెచ్‌డబ్ల్యూవో నగేశ్ తదితరులు ఉన్నారు.

ముందస్తు అరెస్ట్

తానూరు: తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో శుక్రవారం తలపెట్టిన ధర్నాకు వెళ్లకుండా మండలకేంద్రంలో పంచాయతీ కార్మికులను పోలీసులు ఉదయం అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా జీపీ వర్కర్లు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అరెస్టయిన వారిలో రమేశ్, సాయినాథ్, పవార్ రమేశ్ తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: తమ డిమాండ్లు పరిష్కరించాలని తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా లక్ష్మణచాందలో పంచాయతీ కార్మికులను ముందస్తుగా అరెస్టు చేశారు. కార్మికులు మాట్లాడుతూ నాలుగు నెలలుగా వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ



రిజిస్టర్ పరిశీలిస్తున్న అధికారులు

కుంటాల: మండలకేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను శుక్రవారం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రిజిస్టర్లు, సరుకు పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయిస్తూ రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని డీలర్లను ఆదేశించారు. దుకాణంలో స్టాక్ బోర్డ్ ఏర్పాటు చేయాలని సూచించారు. డీఎల్పీవో సుదర్శన్, ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో ఎంఏ రహీంఖాన్, కార్యదర్శి రాజబాపు తదితరులు ఉన్నారు.